

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## సైకో ఫేకూ.. చర్చకు సిద్ధమా?

జగన్‌కు ఐటీ మంత్రి లోకేష్ ఓపెన్ ఛాలెంజ్

6

## త్వరలో వాటర్ పాలసీ

- అనుసంధానం, నిర్వహణ, సంరక్షణ ప్రధానాంశాలు
- ప్రభుత్వ లక్ష్యం.. జల కరవు రహిత రాష్ట్రం..
- ప్రాధాన్యతాక్రమంలో ప్రాజెక్టుల చేపట్టాలని నిర్ణయం
- అవుట్‌సోర్సింగ్ ద్వారా అవసరమైన సిబ్బంది నియామకం
- జలవనరుల శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- మంత్రి రామానాయుడు తోపాటు హాజరైన జిల్లాల అధికారులు

3





# శారదా పీఠం భూములు వెనక్కి...

- గత ప్రభుత్వ దోపిడీకి కేబినెట్ చెక్
- దీపావళి నుంచే దీపం సిలిండర్లు..
- 48 గంటల్లో డీబీటీ ద్వారా చెల్లింపులు
- జీవోఐఆర్ పోర్టల్ పునరుద్ధరణకు నిర్ణయం

2 లో

- పారదర్శకతకు పెద్దపీట వేసిన సర్కారు
- పాలకమండళ్లలో బ్రాహ్మణులు, నాయీబ్రాహ్మణులకు చోటు
- కేబినెట్ నిర్ణయాలను ప్రకటించిన మంత్రి కొలుసు

## సీనరేజ్ ఛార్జీల రద్దు

- ఇసుకపై జీఎస్టీ రద్దుకూ కేబినెట్ ఓకే
- ప్రకటించిన గనుల మంత్రి కొల్లు రవీంద్ర

2 లో

## అది పండుగ కానుకే

- దీపావళి నుంచే ఉచిత సిలిండర్ల పథకం
- పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల వెల్లడి

8 లో

## వేళ్ల అంచుల్లో సర్కారు సేవలు

- మెరుగైన పౌరసేవలకు మెటాతో ఒప్పందం
- నవంబర్ 30నుంచి వాట్సాప్‌లో వంద సేవలు
- డిజిటల్ ఇండియాలో ఆంధ్రా కొత్తపుంతలు
- విప్లవాత్మక మార్పులకు సర్కారు శ్రీకారం..
- దేశంలోనే ఇది తొలి ప్రయోగం

- వివరాలు 5 లో..

## పాఠశాలల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

- అమరావతిలో సెంట్రల్ లైబ్రరీకి రూ.100 కోట్లు ఇవ్వండి
- కేంద్ర విద్యాశాఖ సహాయమంత్రికి నారా లోకేష్ విజ్ఞప్తి
- సానుకూలంగా స్పందించిన మంత్రి.. సాయానికి హామీ



- వివరాలు 4 లో..

## ఏపీవైపు కెగ్జిమ్ చూపు



- రాష్ట్రంలో పెట్టుబడులకు కొరియా సంస్థల ఆసక్తి
- ఐటీ మంత్రిని కలిసిన కెగ్జిమ్ బ్యాంకు ప్రతినిధులు

- వివరాలు 4 లో..

# టార్గెట్.. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్స్!



- పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా అగ్రరాజ్యానికి యువగళం రథసారధి
- 25 నుంచి ఐటీ మంత్రి లోకేష్ అమెరికా పర్యటన
- ఐటి, ఎలక్ట్రానిక్స్ కంపెనీల ప్రతినిధులతో వరుస భేటీలు
- 29న ఐటీ సర్వ్ సినర్జీలో లోకేష్ కీలకోపన్యాసం

4

## మా హక్కులు కాపాడండి

- వక్ఫ్ చట్టంలో కేంద్రం సవరణలు ఆమోదయోగ్యం కాదు
- సీఎం చంద్రబాబుకు విన్నవించిన ముస్లిం సంఘాలు

7



## జగన్ టార్గెట్.. చుక్కల భూములే!

- వైసీపీ నేతలకు కట్టబెట్టేందుకు సాగిన సెటిల్‌మెంట్లు
- కలెక్టర్లు.. వ్యూహాత్మకంగా సహకరించడం దారుణం
- పలు సమస్యల పరిష్కారానికి ప్రజావేదికలో అర్జీలు



10



## త్వరలో చేనేత సహకార సంఘ ఎన్నికలు

- నూతన సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకోండి
- చేనేతల ఆర్థికాభివృద్ధికి చంద్రబాబు కట్టుబడి ఉన్నారు
- పథకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- వర్షాలతో నష్టపోయిన కార్మికుల వివరాలు ఇవ్వాలి
- బీసీ సంక్షేమం, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత ఆదేశం

9



## జగన్ వైరస్‌తో యువత భవిత నాశనం

- ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు కారణం ఆయనే
- ఐదేళ్ల పాలనలో గంజాయి, డ్రగ్స్‌తో భ్రష్టుపట్టించాడు
- మాజీ మంత్రి సుజాత ధ్వజం

8

చైతన్యరథం

# త్వరలో వాటర్ పాలసీ

- అనుసంధానం, నిర్వహణ, సంరక్షణ ప్రధానాంశాలు
- ప్రభుత్వ లక్ష్యం.. జల కరవు రహిత రాష్ట్రం..
- ప్రాధాన్యతాక్రమంలో ప్రాజెక్టుల చేపట్టాలని నిర్ణయం
- అవుట్‌సోర్సింగ్ ద్వారా అవసరమైన సిబ్బంది నియామకం
- జలవనరుల శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష
- మంత్రి రామానాయుడుతోపాటు హాజరైన జిల్లాల అధికారులు



అమరావతి (చైతన్య రథం): అభివృద్ధి లక్ష్యంగా అన్ని రంగాలపై తమ విధానాలను ప్రకటిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. త్వరలోనే అత్యంత కీలకమైన జల విధానాన్ని ప్రకటించేందుకు రంగం సిద్ధం చేస్తోంది. సమగ్ర వివరాలతో వాటర్ పాలసీ విడుదల చేసే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. పాలసీలో నదుల అనుసంధానం, నీటి నిర్వహణ, నీటి సంరక్షణ, కరవురహిత రాష్ట్రమనే అంశాలకు ప్రాధాన్యత ఇవ్వనుంది. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వహణ, నిర్మాణంలోవున్న ప్రాజెక్టుల స్థితిగతులు, ఆర్థిక అవసరాలు, పెండింగ్ పనులపై సీఎం చంద్రబాబు నాయుడు బుధవారం విస్తృత సమీక్ష నిర్వహించారు. జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లాల్లోని ఇరిగేషన్ అధికార్లు సైతం సమీక్షకు హాజరయ్యారు. ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులు చేపట్టి... సాధ్యమైనంత త్వరగా నీటిని అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలే ప్రధాన అజెండాగా ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సమీక్షలో తొలుత పోలవరం ప్రాజెక్టు పనులపై అధికారులు ముఖ్యమంత్రికి ప్రజెంటేషన్ ఇచ్చారు. పోలవరం పనుల్లో ఈసీఆర్ఎఫ్ డ్యామ్ ఏరియాలో డీ వాటర్ పనులు మొదలుపెట్టినట్టు వివరించారు. ఈ ప్రాంతంలో వాటర్ లెవల్‌ను 19 మీటర్లనుంచి 16 మీటర్లకు ఇప్పటి వరకు తగ్గించినట్లు తెలిపిన అధికారులు, ఇప్పటివరకు 0.29 టీఎంసీ జలాలను డీవాటరింగ్ ద్వారా తీసివేశామని వివరించారు. బావర్ కంపెనీ ద్వారానే డయాఫ్రం వాల్ పనులు జరుగుతున్న నేపథ్యంలో.. 2026 మార్చినాటికి డయాఫ్రం వాల్ పనులు పూర్తి చేస్తామని బావర్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. అయితే, అంతకంటే ముందుగానే పూర్తిచేసేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. పోలవరంలో ఫేజ్ -1 పనుల కోసం రూ.7213 కోట్లతో భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కింద ఖర్చు పెట్టాల్సి ఉందని అధికారులు చెప్పడంతో... దశలవారీగా నిధులు మంజూరుతో పనులు పూర్తి చేయాలని సీఎం సూచించారు. డయాఫ్రం వాల్, ఈసీఆర్ఎఫ్ డ్యాం నిర్మాణాలకు ఎంత సమయం పడుతుందనేది నిర్దుష్ట ప్రణాళికతో రావాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. దాని ఆధారంగా యాక్షన్ ప్లాన్‌పై ప్రకటన చేద్దామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇక -హంద్రీనీవా సుజల స్రవంతి మెయిన్ కెనాల్ సామర్థ్యాన్ని పెంచే అంశంపైనా చర్చ సాగింది. రూ.2561 కోట్లు ఖర్చుపెడితే మొత్తం హంద్రీ-నీవా కాల్వల లైనింగ్ పనులు పూర్తి చెయ్యవచ్చని అధికారులు వివరించారు. కాల్వల సామర్థ్యం పెంపుతోపాటు లైనింగ్ పనులూ పూర్తి చెయ్యవచ్చన్న అధికారుల నివేదికను సీఎం చంద్రబాబు అంగీకరించారు. అదే సమయంలో.. హంద్రీ-నీవా ఫేజ్-2లో భాగంగా అడవిపల్లి రిజర్వాయర్‌కు, నీవా బ్రాంచ్ కెనాల్‌కు నీటిని తీసుకువెళ్లేందుకు పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చెయ్యాలని సీఎం ఆదేశించారు.

చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ఫేజ్ -1 పూర్తికి ఇంకా రూ.2043 కోట్లు ఖర్చవుతుందని అధికారులు సీఎం దృష్టికి తేవడంతో.. వచ్చే సీజన్‌నాటికి మొదటి దశలో నీరందించేందుకు అవసరమైన పనులు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ సమస్యల పరిష్కారం కోసం వారంలో ప్రణాళికతో రావాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. గోదావరి -పెన్నా అనుసంధాన ప్రణాళికను చర్చించిన ముఖ్యమంత్రి.. దీనిపై సమగ్ర చర్చకు వివిధ ప్రణాళికలతో రావాలని అధికారులకు సూచించారు. ఇక వెలిగొండ ప్రాజెక్టు ఫేజ్ -1లో రూ.1458 కోట్లు ఖర్చవుతుందని సమావేశం అంచనా వేసింది. ఇందులో సివిల్ వర్కులు రూ.200 కోట్లు కాగా మిగిలింది ఆర్ అండ్ ఆర్, భూసేకరణ ఖర్చు. ఫేజ్ -1లో భాగంగా 1.19 లక్షల ఎకరాలకు వచ్చే సీజన్‌నాటికి నీళ్లిచ్చేలా పనులు పూర్తి చేయాలన్న ముఖ్యమంత్రి.. అవసరమైన నిధులు విడుదలకు అంగీకరించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన హెడ్ వర్కులు, టన్నెల్స్ 1, 2, ఫీడర్ చానల్, రిజర్వాయర్ రెగ్యులేటర్‌వంటి నిలిచిపోయిన పనులు పూర్తి చేసి వచ్చే సీజన్ నాటికి నీరివ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఉత్తరాంధ్రలో వంశధార ఫేజ్ -2 ప్రాజెక్టుకు రూ.122 కోట్లు ఖర్చవుతుందని, వచ్చే సీజన్‌కు పనులు పూర్తి చేస్తామని అధికారులు వివరించారు. ఏపీలోవున్న అన్ని ప్రాజెక్టుల్లో కలిపి మొత్తం 983 టీఎంసీ నీటి నిల్వ కెపాసిటీ కాగా.. ప్రస్తుతం 840 టీఎంసీ నీరు ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వర్షాలు, వరదలు తగ్గేలోగా ఎంత సాధ్యమైతే అంత నీరు తరలించి రిజర్వాయర్లు నింపాలని సీఎం ఆదేశించారు. సోమశిల, కండలేరుకు మరో 46 టీఎంసీ నీరు వస్తే పూర్తిగా నిండే అవకాశముందని అధికారులు వివరించారు. నవంబర్‌లోపు ఈ రెండు ప్రాజెక్టులు నీటితో నింపుతామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. సోమశిల స్వర్ణముఖి లింక్ కెనాల్ ద్వారా బాలాజీ రిజర్వాయర్‌కు నీటిని తీసుకువెళ్లేందుకు అవసరమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల్లో ఇంకా 21 టీఎంసీ నీటి నిల్వకు అవకాశలముందని తెలిపిన అధికారులు, ఉత్తరాంధ్రకు సంబంధించి పెండింగ్‌లోవున్న ప్రాజెక్టులకు ప్రాధాన్యతనిచ్చి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. గ్రౌండ్ వాటర్ మానిటరింగ్, రిజర్వాయర్ వాటర్ లెవల్ మానిటరింగ్ నెట్‌వర్క్ ఏర్పాటుకు అవసరమైన రూ.23 కోట్లు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అంగీకరించారు.

రాష్ట్రంలోని ప్రాజెక్టుల పూర్తిగా సవివర ప్రణాళికలు సిద్ధమైన తరువాతే సమగ్ర వివరాలతో వాటర్ పాలసీ విడుదల చేయాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉంది. నదుల అనుసంధానం, నీటి నిర్వహణ, నీటి సంరక్షణ, కరవురహిత రాష్ట్రం అనే అంశాలతో వాటర్ పాలసీని రూపొందించే ఆలోచన చేస్తోంది. సాగునీటి ప్రాజెక్టుల ఆపరేషన్ అండ్ మెయింటనెన్స్ కోసం ఏటా రూ.983 కోట్లు ఖర్చు పెట్టాల్సి ఉండగా... గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం రూ.275 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అయితే, ఈ ఏడాదికి అవసరమైన రూ.983 కోట్లు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. పంట కాలువలు, డ్రెయిన్లు, రిజర్వాయర్ల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని అవుట్ సోర్సింగ్ మేనేజ్‌మెంట్ పద్ధతిన తీసుకోవాలని సీఎం సూచించారు. గత ప్రభుత్వ అసమర్థ విధానాలు, నిర్వహణా లోపాల  కారణంగా ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పరిధిలోని మొత్తం 467 లిఫ్ట్ స్కీంలు మూలనడ్డాయని, ఈ కారణంగా 2.9 లక్షల ఎకరాల సాగు తగ్గిందని అధికారులు వివరించారు. ఈ సమస్య పరిష్కారం కోసం రాష్ట్రంలో మొత్తం లిఫ్ట్ ఇరిగేషన్ కింద ఉన్న 8.11 లక్షల ఎకరాల సాగుకు అవసరమైన 1047 ఎత్తిపోతల పథకాల నిర్వహణ కోసం, రిపేర్లు కోసం పదేళ్లకు యాన్యుటీ పద్ధతిన ప్రణాళిక సిద్ధం చేయాలని చంద్రబాబు సూచించారు. నిలిచిపోయిన వరల్డ్ బ్యాంక్, జైకా, పీఎంకెఎస్‌వై, సీఏడీడబ్ల్యుఎం సంస్థల నిధులను మళ్లీ రాబట్టి... మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల మరమ్మతులు చేపట్టి అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

## టీడీపీ సీనియర్ నేత కొసరాజు మృతి బాధాకరం

**ముఖ్యమంత్రి చంద్రబాబు**

అమరావతి (చైతన్య రథం): టీడీపీ సీనియర్ నాయకుడు కొసరాజు వెంకటరాయుడు మృతి బాధాకరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆవిర్భావం నుంచి వెంకటరాయుడు పార్టీ బలోపేతానికి కృషి చేశారని, అటువంటి సీనియర్ నేతను కోల్పోవడం పార్టీకి తీరని లోటన్నారు. పొన్నూరు నియోజకవర్గంతో పాటు గుంటూరు జిల్లాలో పార్టీ పటిష్టతకు వెంకటరాయుడు కృషి చేశారని కొనియాడారు. వెంకటరాయుడు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. కుటుంబ సభ్యులకు సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.





ముఖ్యమంత్రి చంద్రబాబును బుధవారం చెన్నైలోని కొరియా రాయబారి కిమ్ చాంగ్ న్యూన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఏపీకి పెట్టుబడుల అంశం.. వివిధ రంగాల్లో పరస్పర భాగస్వామ్యంపై ముఖ్యమంత్రితో కిమ్ చాంగ్ చర్చించారు. పరస్పర సహకారాన్ని బలోపేతం చేయడంపై కొరియా రాయబారితో ఆహ్లాదకరమైన చర్చ జరిగినట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఎక్స్ వేదికపై పోస్టు చేశారు.

# వేళ్ల అంచుల్లో సర్కారు సేవలు

- మెరుగైన పౌరసేవలకు మెటాతో ఒప్పందం
- నవంబర్ 30నుంచి వాట్సాప్‌లో వంద సేవలు
- డిజిటల్ ఇండియాలో ఆంధ్రా కొత్తపుంతలు
- విప్లవాత్మక మార్పులకు సర్కారు శ్రీకారం..
- దేశంలోనే ఇది తొలి ప్రయోగం



అమరావతి (చైతన్య రథం): ఏపీ ప్రభుత్వం పాలనా విధానాన్ని కొత్త పుంతలు తొక్కిస్తోంది. పౌర సేవలను ప్రజల చేతివేళ్ల అంచులకు చేరుస్తూ.. మెటా ప్లాట్‌ఫాం తో ఒప్పందం కుదుర్చుకుంది. పౌర సేవలను వాట్సాప్ కు అనుసంధానిస్తూ.. పాలనా విధానాన్ని సులభతరం, వేగవంతం చేసింది. పాలనకు సాంకేతికతను అను సంధానించి ఎన్డీయే ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టడమే కాదు, దేశంలోనే తొలి ప్రయోగం గా పౌర సేవలను ప్రజల చేతివేళ్ల అంచులకు చేర్చింది. వాట్సాప్ బిజినెస్ సొల్యూషన్ ద్వారా సేవలందించేం దుకు మెటా ప్లాట్‌ఫాం సంస్థతో మంగళవారం కుదుర్చుకున్న ఒప్పందం గుణాత్మక ఆవిష్కరణకు అభివర్ణించొచ్చు. మూడు ప్రాథమిక నమూనాల్లో.. అంటే -జీ టూ సీ (ప్రభుత్వం నుండి పౌరులకు), బీ టూ సీ (వ్యాపారం నుండి వినియోగదారునికి), జీ టూ జీ (ప్రభుత్వం నుండి ప్రభుత్వం) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వాట్సాప్ డెలివరీ ప్లాట్‌ఫాంగా ఉపయోగ పడుతుంది. ఫేజ్-1లో భాగంగా నవంబర్ 30, 2024నుంచీ వాట్సాప్ ద్వారా వందరకాల సేవలను అమల్లోకి తెచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుం టోంది. మొదటిదశలో వాణిజ్యరంగంలో సమర్థవంత మైన ప్రభుత్వ సర్వీస్ డెలివరీ కోసం రీఇంజనీరింగ్ ప్రక్రియ, విధానాలను అమలు చేస్తారు. రెండోదశలో ఎటువంటి ప్రతిబంధకాలు లేకుండా సులభంగా పౌరసేవలు అందిస్తారు. ఈ ప్రక్రియలో క్రిందివిధంగా వివిధ రకాల సేవలను అందించడానికి ప్రాథమికంగా నిర్ణయించారు.

## 1 ఎండోమెంట్ సేవలు

ఆంధ్రప్రదేశ్‌లోని 7 ప్రధాన దేవాలయాల్లో దర్శనం, వసతి, విరాళాలు, వివిధరకాల సేవల కోసం స్లాట్‌ను బుక్ చేసుకోవడం వంటి సేవలు వాట్సాప్ ద్వారా అందుబాటులోకి వస్తాయి.

## 2 రెవెన్యూ సేవలు

పౌరులు వివిధ రకాల సేవల కోసం చేసుకున్న తమ దరఖాస్తుల స్థితిని సులభంగా తనిఖీ చేసుకోవడానికి వీలుకలుగుతుంది. పారదర్శకమైన యాక్సెస్‌తో సర్వే నంబర్లు, భూభాగాలకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉంటాయి. సర్వే నెంబర్ల ఆధారంగా భూమిని గుర్తించడం సాధ్యమవుతుంది. ఈ సమాచారాన్ని స్వతంత్రంగా కనుగొనడంలో వినియోగదారుల యాక్సెసిబిలిటీని మెరుగుపర్చుతారు. కులం, ఆదాయ ధృవీకరణ పత్రాల కోసం అభ్యర్థనలను క్రమబద్ధీకరిస్తారు. జనన, మరణ ధృవీకరణ పత్రాల జారీ కోసం వాట్సాప్ ద్వారా దరఖాస్తు చేసుకునే సౌలభ్యం పౌరులకు లభిస్తుంది.

## 3 పౌర సరఫరాలు

పౌరులు రేషన్ కార్డ్‌ల కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలనే దానిపై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదలయ్యాక రేషన్ కార్డులను జారీ చేయడం, రేషన్ పంపిణీ స్టేటస్‌ను అప్‌డేట్ వంటి సేవలు అందుబాటులోకి వస్తాయి.

## 4 మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ అఫైర్స్ (ఎంఎ అండ్ యుడి)

కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఆస్తి పన్ను చెల్లింపు, జనన, మరణ ధృవీకరణ పత్రాలు, వాణిజ్య లైసెన్సులువంటి సేవలు వాట్సాప్ ద్వారా పొందే అవకాశం ఏర్పడుంది.

## 5 నమోదు

రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు సంబంధించి వాట్సాప్‌ను సాంకేతిక భాగస్వామిగా సేవలను అభివృద్ధి చేస్తుంది. భద్రతను నిర్ధారించే రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించి సకాలంలో నోటిఫికేషన్‌లు, సర్టిఫికెట్‌లు జారీ, రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ మొదలైన వాటి కోసం దరఖాస్తు చేయడానికి అవకాశమేర్పడుంది.

## 6 విద్యుత్ శాఖ

విద్యుత్ శాఖలోని ఏపీఈపీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్, ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో విద్యుత్ బిల్లు చెల్లింపునకు వాట్సాప్ ద్వారా అవకాశం లభిస్తుంది. ప్రజల అభ్యర్థనల మేరకు జియో లొకేషన్ ఆధారంగా కొత్త హై-టెన్షన్ లైన్‌లు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌లను ఇన్‌స్టాల్ చేయడం, ట్రాన్స్‌కో, అంతర్గత కమ్యూనికేషన్ ఛానెల్‌లు, అలర్ట్ సర్వీస్‌లు అందుబాటులోకి వస్తాయి.

## 7 పరిశ్రమలు

పరిశ్రమల శాఖ ఇప్పటికే ఔట్ రీచ్ కమ్యూనికేషన్ కోసం చాట్‌బాట్‌లను ఉపయోగిస్తోంది. యుటిలిటీ సేవలను ఏకీకృతం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. వ్యవస్థాపకుల కోసం సింగిల్ డెస్క్ పోర్టల్‌ను ఏకీకృతం చేయడం కోసం విధివిధానాలు సిద్ధమయ్యాయి. భూమి కేటాయింపు కోసం దరఖాస్తు చేయడం, పెట్టుబడి విధానం, ప్రమోషన్ వంటివాటికి అవకాశం లభిస్తుంది.

## 8 రవాణాశాఖ

అన్ని రవాణా లైసెన్స్‌లకు సంబంధించిన సేవలు, అనుమతులు ఇప్పటికే ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి, వినియోగదారుల సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి అన్ని ఫేస్‌లెస్ సర్వీస్‌లను వాట్సాప్‌తో ఏకీకృతం చేసి సేవలను అందుబాటులోకి తెస్తారు. ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ మోడల్‌లో ఏపీఎస్ ఆర్టీసితో మెటా టీమ్ కలిసి పనిచేస్తుంది. టిక్కెట్ బుకింగ్, పార్సిల్ బుకింగ్‌ల కోసం ఏపీఎస్ ఆర్టీసీలో సేవలను ఏకీకృతం చేస్తారు.

## 9 పాఠశాల విద్య

తల్లిదండ్రులు, విద్యార్థులు, డిపార్ట్‌మెంట్ కార్యనిర్వాహకులకు ముఖ్యమైన సమాచారాన్ని పంపడం వంటి సేవలు వాట్సాప్‌తో అనుసంధానం చేయడం వల్ల సులభతరమవుతాయి. విద్యార్థుల హాజరు, పనితీరుకు సంబంధించి 7 మిలియన్ల మంది తల్లిదండ్రులతో కమ్యూనికేట్ చేయడానికి మొబైల్ నంబర్‌తోపాటు ఆధార్ ప్రామాణీకరణతో మెసేజింగ్ సిస్టమ్ అందుబాటులోకి వస్తుంది. పాఠ్యప్రణాళిక ఫలితాలను ట్రాక్ చేయడంతోపాటు మెటా బృందం డిజిటల్ నాగ్రిక్‌వంటి అదనపు కోర్సులను కూడా అందుబాటులోకి తేవడానికి కృషిచేస్తుంది.

## 10 ఉన్నత విద్య

ప్రవేశ పరీక్షలు, అడ్మిషన్లు మొదలైన వాటికోసం హెచ్చరికలను షెడ్యూల్ చేయడం వంటి సమాచారం అప్ డేట్‌గా తెలుసుకునే అవకాశం లభిస్తుంది. స్టూడెంట్ -స్టాఫ్ సపోర్ట్ సర్వీసెస్, వర్చువల్ టీచింగ్ అసిస్టెన్స్, కమ్యూనికేషన్, ఇతర సాఫ్ట్ స్కిల్స్ మెరుగుపరచడానికి ఎల్ఎంఎస్ వంటివి అందుబాటులోకి వస్తాయి. విద్యా సేవలకు అంతరాయంలేని యాక్సెస్ కోసం అపార్ ఐడీని అనుసంధానిస్తారు. డ్రగ్, పొగాకురహిత క్యాంపస్‌ల కోసం ప్రచారాలు, యూనివర్సిటీల్లో వివిధ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులు చేసుకునే సౌలభ్యం లభిస్తుంది.

## 11 నైపుణ్యాల అభివృద్ధి మరియు శిక్షణ

భారత ప్రభుత్వ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా పలురకాల నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు అందుబాటులోకి వస్తాయి. స్కిల్ డెవలప్‌మెంట్ అవసరాలపై డేటాను సేకరించేందుకు స్కిల్ సెన్సస్ నిర్వహించడంలో మెటా సహకరిస్తుంది. మెటా బృందం వాయిస్/ టెక్ట్స్ ద్వారా డైనమిక్ ప్రతిస్పందనల కోసం ఏఐని ఏకీకృతం చేస్తుంది.

## 12 ఐటి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజి

ఆయా శాఖల్లో డేటా సెక్యూరిటీ ప్రోటోకాల్‌ను నిర్ధారించడం కీలకం. వాట్సాప్ అనేది అదనపు కమ్యూనికేషన్ ఛానెల్ మాత్రమే. మొత్తం డేటా ప్రభుత్వం వద్ద ఉన్నందున ఇంటిగ్రేషన్ కోసం వైట్‌లిస్ట్ చేయదగిన సమాచారాన్ని అందుబాటులోకి తెస్తారు. డిపార్ట్‌మెంటల్ సమాచారం ఇంటిగ్రేషన్ కోసం సాధ్యాసాధ్యాలను పరిశీలించి, ప్రణాళికను తయారుచేసి నిర్దిష్ట కాలవ్యవధిలో ఏకీకృతం చేస్తారు.

## 13 గ్రామ సచివాలయాలు, వార్డుసచివాలయ విభాగం

గ్రామ, వార్డు సచివాలయ్యాల్లో సమర్థవంతమైన సర్వీస్ డెలివరీ కోసం 29 విభాగాల్లో 350 సేవలు ఇప్పటికే ఏకీకృతం చేయబడ్డాయి. వివిధ విభాగాలకు అనుసంధానించడం ద్వారా ఇతర డైనమిక్ సేవలను సమాంతరంగా అందుబాటులోకి తెస్తారు. వాట్సాప్ గంటకు 10 లక్షల అలర్ట్‌ల సామర్థ్యంతో రియల్ టైమ్ నోటిఫికేషన్‌లను సులభతరం చేస్తుంది. పర్యాటకరంగానికి సంబంధించి అవసరమైన అప్‌డేట్లు, ప్రయాణ సమాచారం అందుబాటులోకి వస్తుంది. పౌరులు తమ సమస్యలను తెలియజేయడానికి క్రమబద్ధమైన వేదికగా ఉపకరిస్తుంది. రాష్ట్రంలో అమలవుతున్న ఇన్ఫ్రా ప్రాజెక్టులు, రహదారి పరిస్థితులు వంటివాటిపై రెగ్యులర్ అప్‌డేట్‌లు లభిస్తాయి. వ్యవసాయ రంగానికి సంబంధించి మార్కెట్ ధరలు, వాతావరణం, ఉత్తమ యాజమాన్య నిర్వహణ పద్ధతులపై సమాచారం పొందవచ్చు. వివిధ పన్నులకు సంబంధించిన సమాచారం, గడువులు, విధానాలపై కమ్యూనికేషన్ సులభతరమవుతుంది. ప్రభుత్వ అవసరాలకు అనుగుణంగా ఆటోమేటెడ్ వర్క్ ఫ్లో క్రమబద్ధీకరణ మెరుగుపడుతుంది.

ఈ సాంకేతిక ఆధారిత ఆవిష్కరణ.. పౌర సేవలను ప్రజలకు వేగంగా అందించడంతోపాటు, భవిష్యత్‌లో మరిన్ని సాంకేతిక పరిష్కారాలకు దారితీసే మార్గదర్శ కంగా ఉండనుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ కొత్త వాట్సాప్ సర్వీసులతో దేశంలోనే ముందంజలో నిలుస్తూ, ప్రజలజీవితాలను మరింత సులభతరం చేసేందుకు ఒప్పందాన్ని విజయవంతంగా అమలు చేయనుంది.





గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్‌లోని శ్రీ ఫంక్షన్ హాలులో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడి మనుమడు విష్ణు- సాయిసాత్విక నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. కాబోయే దంపతులను ఆశీర్వదించి శుభాశీస్సులు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.

# సైకో ఫేకూ.. చర్చకు సిద్ధమా?

## జగన్‌కు ఐటీ మంత్రి లోకేష్ ఓపెన్ ఛాలెంజ్



అమరావతి (చైతన్య రథం): ఎన్డీయే ప్రభుత్వ పాలనా విధానాలపై బురద జల్లేందుకు అనుక్షణం అవాకులూ, అసత్యాలను ప్రచారం చేస్తున్న పులివెందుల ఎమ్మెల్యే జగన్‌రెడ్డిపై ఐటీ మంత్రి నారా లోకేష్ విరుచుకుపడ్డారు. నీతిలేని రాజకీయాలకు దిగజారిన జగన్‌రెడ్డి.. ప్రభుత్వంపై తాను చేస్తున్న ఆరోపణలు సత్యాలే అయితే బహిరంగ చర్చకు సిద్ధమవ్వాలని నారా లోకేష్ సవాల్ చేశారు. 'సైకో ఫేకూ.. నీ అబద్దాలపై నాతో బహిరంగ చర్చకు సిద్ధమా'? అంటూ సంచలన సవాల్ విసిరారు. మంత్రి లోకేష్ సవాల్ ఆయన మాటల్లోనే..

'ప్రతిపక్షంలోవున్నా, ప్రభుత్వంలోవున్నా మన అభిప్రాయాలను వ్యక్తపరిచే విధానం గౌరవప్రదంగా ఉండాలని మా నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు మాకు హితబోధ చేస్తూనే వుంటారు. నిజంవైపు నిలబడాలని టీడీపీ కేడర్ నుంచి లీడర్ వరకూ దిశానిర్దేశం చేశారు. మన ప్రవర్తన భవిష్యత్ తరానికి ఆదర్శంగా ఉండాలని చెబుతారు. వైసీపీ పునాది హింస, అసత్యాలపై నిర్మించబడింది. అబద్దాలకోరు వైఎస్ జగన్ రాజకీయ పార్టీ ముసుగులో నేర సామ్రాజ్యం నిర్మించాడు. వైసీపీ అధినాయకుడై ఉండి ఆయనే అబద్దాలు మాట్లాడతాడు. తన పార్టీ నేతలతో అబద్దాలు మాట్లాడిస్తాడు. ఇవే అబద్దాలను తన మీడియా సంస్థల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తాడు. ఫేక్ చేయడం, మార్ఫింగ్ చేసి తాను, తన పార్టీ, తన మనుషుల ద్వారా విషప్రచారం చేయిస్తాడు వైఎస్ జగన్. వైఎస్ జగన్ అబద్దాల వెనుక నిజాలు ప్రజల ముందుంచుతున్నాను.

**జగన్ అబద్ధం:** కూటమి ప్రభుత్వం దిశ చట్టాన్ని నిలిపేసింది.

**నా జవాబు:** దిశా చట్టం లేనే లేదు. అదంతా పచ్చి అబద్ధం. చట్టమే లేనప్పుడు మేం ఎలా ఆపేస్తాం?

**జగన్ అబద్ధం:** 2019-24 మధ్య శాంతిభద్రతలు మెరుగ్గా ఉన్నాయి

**నా జవాబు:** 2019-24 మధ్య జగన్ పాలనాకాలంలో 2027మంది మహిళలు దారుణ హత్యకు గురయ్యారు. ఒక్క నిందితుడిపైనా దిశ చట్టం కింద విచారణ జరగలేదు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో 30 వేలమంది మహిళలు అదృశ్యమయ్యారు.

**జగన్ అబద్ధం:** ఎన్డీఏ ప్రభుత్వంలో పోలీసులు శాంతిభద్రతలు పట్టించుకోవడంలేదు.

**నా జవాబు:** వైఎస్ జగన్ హయాంలో -ప్రశ్నించే ప్రజలు, ప్రతిపక్షాలను హింసించడానికి పోలీసు వ్యవస్థని విచ్చలవిడిగా వాడారు. నేరస్తులను పట్టుకోవడానికి పోలీసు వ్యవస్థకి అవసరమైన మౌలిక సదుపాయాలు, టెక్నాలజీ, మ్యాన్ పవర్ కోసం ఒక్క రూపాయి విదల్చలేదు వైఎస్ జగన్ ప్రభుత్వం. జనం భద్రతని గాలికొదిలేసి.. జగన్ భద్రత కోసం తాడేపల్లి ప్యాలెస్‌చుట్టూ ఐరన్ కాంపౌండ్‌ను నిర్మించడానికి ప్రభుత్వ నిధులు రూ.12.85 కోట్లు వెచ్చించారు. నేరస్తులను పట్టుకోవడానికి ఉపయోగపడే సీసీ కెమెరాలకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. మరమ్మతులు చేయించలేదు.

ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యమిచ్చారు. నేరాలు జరగకుండా నిఘాకు, నేరస్తులను పట్టుకునేందుకు ఎంతో అవసరమైన సీసీ కెమెరాలు 13,000 పైగా నిధులు మంజూరు చేశారు. నేరగాళ్లకు వైఎస్సార్సీపీ అండగా నిలుస్తుంటే, ఏపీలో మహిళలకు ఎన్డీయే ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో మహిళలను దుర్భాషలాడేందుకు, దాడులు చేసేందుకు జగన్ తన నేరగాళ్లకు స్వేచ్ఛనిచ్చాడు. అందుకే మహిళలు జగన్‌ని అధికారం నుంచి దింపారనేది నిజం. మహిళలకు రక్షణ లేకుండా చేసిన జగన్ అరాచకాలు అన్నీ ఇన్నీ కావు. వ్యవస్థలను గాడిలో పెట్టి, మహిళలు సురక్షితంగా భావించే వాతావరణాన్ని కల్పించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తోంది. సొంత చెల్లెళ్ళను, తల్లిని హింసించే జగన్ ఆయన పార్టీకి మహిళలు సురక్షితంగా ఉండడం ఇష్టం లేదు. ఇది వైకాపా వాళ్ల సంస్కృతి. వైఎస్ జగన్ అబద్ధం చెప్పకపోతే, పైన పేర్కొన్న అంశాలపై చర్చకు రావాలని నేను సవాలు విసురుతున్నా. చర్చకు రాలేదంటే సైకో ఫేకూ జగన్ అని తాను ఒప్పుకున్నట్టే..! అంటూ మంత్రి లోకేష్ విరుచుకుపడ్డారు.

### డ్రోన్ టెక్ నవ ఆవిష్కరణలకు

# ముందడుగు

- వచ్చే ఐదేళ్లలో సాంకేతికలో విప్లవాత్మక మార్పులు
- సదస్సుతో తయారీదారుల్లో పెరిగిన విశ్వాసం
- పెట్టుబడులపరంగా సవాళ్లునా స్టార్టప్‌లతో భరోసా
- అమరావతి డ్రోన్ సమ్మిట్‌లో వక్తల అభిప్రాయాలు
- విజయవంతంగా ముగిసిన రెండురోజుల సదస్సు
- రాష్ట్ర ప్రభుత్వం తరపున అధికారుల అభినందనలు



మంగళగిరి(చైతన్యరథం): డ్రోన్ టెక్నాలజీ రంగంలో దేశానికి దశదిశను నిర్దేశించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతకు అనుగుణంగా రాష్ట్రాన్ని దేశ డ్రోన్ రాజధానిగా మార్చాలనే ఆయన ఆకాంక్షకు అనుగుణంగా మంగళగిరి సీకే కన్వెన్షన్స్‌లో రెండురోజుల పాటు నిర్వహించిన అమరావతి డ్రోన్ సమ్మిట్-2024 బుధవారంతో విజయవంతంగా ముగిసింది. డ్రోన్ టెక్ నవ ఆవిష్కరణలకు ఈ సదస్సు గొప్ప ముందడుగు అని, వచ్చే ఐదేళ్లలో ఈరంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటాయని సదస్సులో పాల్గొన్న పలువురు వక్తలు అభిప్రాయం వ్యక్తంచేశారు. సదస్సుతో డ్రోన్ల తయారీదారుల్లో విశ్వాసం పెరిగిందని.. ఈ ఊపుతో పరిశోధన, అభివృద్ధి (ఆర్ అండ్ డీ), వివిధ రంగాల్లో డ్రోన్ల వినియోగం తదితరాల్లో గణనీయ అభివృద్ధి సాధ్యపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. యువ భారత్‌లో మేధస్సుకు కొదవలేదు.. అయితే పెట్టుబడుల పరంగా సవాళ్లు ఉన్నాయని చెబుతూనే వాటిని ఎదుర్కొనేలా స్టార్టప్‌లను ప్రోత్సహించేలా ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయన్న భరోసా ఈసదస్సు ద్వారా లభించిందని వెల్లడించారు.

### పెట్టుబడులపరంగా సవాళ్లపై మేధోమథనం

రెండోరోజు బుధవారం డ్రోన్ రంగ నిపుణులు, ప్రభుత్వ అధికారులతో కూడిన ప్యానళ్లు విస్తృతంగా చర్చించాయి. ఐఐటీ మద్రాస్ డిఫెన్స్ డ్రోన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ హెచ్.ఎస్.ఎన్.మూర్తి ఆధ్వర్యంలో వార్‌ఫేర్ విత్ ఇండీజినస్ డ్రోన్ అండ్ యాంటీ డ్రోన్ టెక్నాలజీస్, ఆదేవిధంగా హంచ్ మొబిలిటీకి చెందిన అమిత్ దత్తా నేతృత్వంలో భారతీయ డ్రోన్ రంగంలో పెట్టుబడుల పరంగా ఉన్న సవాళ్లపై చర్చ జరిగింది. రెడ్వింగ్ ల్యాబ్స్ కో ఫౌండర్ అన్షుల్‌శర్మ ఆధ్వర్యంలో ఆరోగ్యరంగంలో ఏరియల్ మెడికల్ సపోర్ట్, డ్రోన్ అంబులెన్సులు తదితరాలపై చర్చ జరిగింది. రాష్ట్ర ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి జె.నివాస్, ఏపీఎం ఎస్ ఐడీసీ వీసీ అండ్ ఎండీ జి.లక్ష్మీషా చర్చల్లో పాల్గొన్నారు. డ్రోన్ టెక్నాలజీస్ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరవేయడంలో, డ్రోన్ సాంకేతిక అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. స్టార్టప్‌లకు ఫండింగ్‌కు సంబంధించి అమలవుతున్న విధానాలను వివరించారు.

### డ్రోన్‌ల వినియోగంపై కీలక ప్రసంగం

మారుమూల గ్రామా, గిరిజన ప్రాంతాల ప్రజలకు సైతం నాణ్యమైన వైద్యసేవలు అందిం చడంలో డ్రోన్ సాంకేతిక అనుసంధాన సాధ్యాసాధ్యాలపైనా చర్చించారు. డిజిటల్ భూరికార్డుల రూపకల్పనలో డ్రోన్‌ల వినియోగంపై ప్రకాశంజిల్లా జేసీ రోణంకి గోపాలకృష్ణ కీలక ప్రసంగం చేశారు. డ్రోన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ స్మిత్‌షా నేతృత్వంలో డ్రోన్ రంగానికి అవసరమైన నైపుణ్యవంతులైన మానవ వనరుల అభివృద్ధిపై చర్చ జరిగింది. ఏపీ డ్రోన్ కార్పొరేషన్ చైర్మన్, ఎండీ కె.దినేష్‌కుమార్ ఇటీవల విజయవాడ వరదలసమయంలో డ్రోన్ల వినియోగం విజయవంతం కావడంపై కీలక పీపీటీని ప్రజెంట్ చేశారు. విపత్తుల నిర్వహణలో డ్రోన్ సాంకేతికతపై దార్శనికతను ఆవిష్కరించారు. వరద మ్యాపింగ్, పర్యవేక్షణ, ముంపు నష్టాల సత్వర అంచనా, ఆహారం, ఇతర సామగ్రి సరఫరా, పారిశుధ్య కార్యకలాపాల్లో డ్రోన్లను వినియోగించిన తీరును వివరించారు. 437 డ్రోన్లు, 846 మంది సిబ్బంది, 4,073 ట్రిప్పుల ద్వారా ప్రజలకు అందించిన సేవలను వివరించారు. ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంతో అమరా వతి డ్రోన్ సదస్సు-2024ను విజయవంతంకావడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాలశాఖ కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్, ఏపీ డ్రోన్ కార్పొరేషన్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.దినేష్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కార్యక్రమంలో భాగస్వాములైన వారిని ఘనంగా సత్కరించారు.



# మా హక్కులు కాపాడండి

◆ వక్ఫ్ చట్టంలో కేంద్రం సవరణలు ఆమోదయోగ్యం కాదు

◆ సీఎం చంద్రబాబుకు విన్నవించిన ముస్లిం సంఘాలు

అమరావతి (చైతన్య రథం): ఆలిండియా ముస్లిం లా బోర్డు సహా ఇతర రాష్ట్రాలనుంచి వచ్చిన పలు ముస్లిం సంఘాల ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రి ఎన్ఎండి ఫరూఖ్, మండలి మాజీ చైర్మన్ షరీఫ్ సహా పార్టీ మైనారిటీ నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబును సచివాలయంలో కలిశారు. వక్ఫ్ యాక్ట్ సవరణపై కేంద్రం చేసిన ప్రతిపాదనలపై తమ అభ్యంతరాలు తెలిపారు. కేంద్రం తీసుకొచ్చిన ప్రతిపాదన వల్ల వక్ఫ్‌బోర్డు నిర్వీర్యమవుతుందని.... ఈ చర్య ముస్లింవర్గ హక్కులు, మనోభావాలను దెబ్బతీస్తుందని వివరించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల ప్రతినిధులు తమ అభ్యంతరాలను, ఆందోళనను వివరించారు. వక్ఫ్ చట్టంలో మార్పులను అంగీకరించవద్దని, పార్లమెంట్‌లో చట్టాన్ని వ్యతిరేకించాలని కోరుతూ ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించారు. దీనిపై చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి ముస్లిం ప్రతినిధులకు తెలిపారు.



# వరద బాధితులకు వెల్లువెత్తుతున్న విరాళాలు

అమరావతి(చైతన్యరథం): వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి దాతల నుంచి విరాళాలు కొనసాగుతున్నాయి. బుధవారం సీఎం చంద్రబాబును సచివాలయంలో కలిసి విరాళాలకు సంబంధించి చెక్కులు అందజేశారు.

ఈ సందర్భంగా చంద్రబాబు వారిని అభినందించారు. విరాళాలు అందజేసిన వారిలో టుబాకో బోర్డ్ ఈడీ అద్దంకి శ్రీధర్‌బాబు రూ.89,52,452,కృష్ణవేణి డిగ్రీ కాలేజీ యాజమాన్యం, విద్యార్థులు రూ.5 లక్షలు, సోమరాజు భూపతిరాజు రూ.5 లక్షలు, ప్రైవేట్ స్కూల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రూ.5లక్షలు, పి.వెంకట సుబ్బారావు రూ.5లక్షలు, నంద్యాల ప్రజల తరపున మంత్రి ఫరూక్ రూ.4.10 లక్షలు, పి.సత్యనారాయణ రూ.2లక్షలు, కామినేని మల్లికార్జున రూ.1.55లక్షలు, ఆంధ్రాపెన్షనర్స్‌పార్టీ రూ.1.5 లక్షలు, నిహారికా ఏజన్సీస్ రూ.1.4 లక్షలు, న్యూక్లియస్ ఎడ్యుకేషనల్‌చారిటబుల్ సొసైటీ రూ.1.10 లక్షలు, ఆంధ్ర రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం రూ.1,01,116, ఏపీ కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియే షన్ రూ.లక్ష, నాగేశ్వరరావు అవధాన రూ.లక్ష, ఎస్. గోవర్ధన్‌రెడ్డి రూ.లక్ష, ఎస్.సాధిక్‌బాషా రూ.75,000, శ్రీ వీరాంజనేయస్వామి రూ.70,000,ఎ.వి.నాగేశ్వరరావు రూ.40 వేలు,వి.సాంబశివరావు రూ.40,200, జేసీవీ కెమికల్స్ రూ.32,280, శ్రీ సాయిరామ్ ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ సొసైటీ రూ.25,000, కరుణా మయ ఇంగ్లీష్ మీడియం స్కూల్ రూ.25 వేలు, రవీంద్ర ఎడ్యుకేషనల్ సొసైటీ రూ.25వేలు, శ్రీ వినాయక సర్వీసెస్ రూ.25 వేలు, దివిలి కృష్ణ రూ.20 వేలు, సింహాద్రి నాగరాజు రూ.20వేలు,డియ్యాల మధుసూదన్‌రావు రూ.12వేలు, బాల వెంకటయ్య రూ.10వేలు, సాయి శ్రీనివాస్ ఫెర్టిలైజర్స్ రూ.7,516, మొగల్ సలీంబాషా రూ.5,200 ఉన్నారు.












# అది పండుగ కానుకే

- దీపావళి నుంచే ఉచిత సిలిండర్ల పథకం
- పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల వెల్లడి



అమరావతి (చైతన్య రథం): కూటమి ఉమ్మడి మేనిఫెస్టోలోని సూపర్ 6 పథకాల అమలులో భాగంగా తొలి హామీని దీపావళినుంచి అమలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో సాగిన కేబినెట్ సమావేశం నిర్ణయించిందని పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. రాష్ట్ర సచివాలయంలో జరిగిన నాలుగో ఇ-క్యాబినెట్ భేటీలో దాదాపు 15 అంశాలపై తీసుకున్న నిర్ణయాలను మంత్రుల బృందం సంయుక్తంగా వెల్లడించారు. అందులో భాగంగా రాష్ట్ర పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ 'ఉచిత సిలిండర్ల పథకం' అమలుపై కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాన్ని ప్రకటించారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన ఉమ్మడి మేనిఫెస్టోకు అనుగుణంగా సూపర్ 6 పథకాల అమల్లో భాగంగా అక్టోబరు 31న దీపావళి పండుగ నుంచి మూడు సిలిండర్ల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. ఆరోజే సిలిండర్లను డెలివరీ చేస్తామని, ఇందుకై మూడు రోజుల ముందునుండే సిలిండర్ల బుకింగ్ ప్రక్రియ ప్రారంభించేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు. పథకం అమలుకు ఏటా రూ.2,684 కోట్లమేర ఖర్చవుతుందన్నారు. సిలిండర్ల పథకం అమలుకు మూడు గ్యాస్ కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. ప్రతి గ్యాస్ సిలిండర్ ధర రూ.894.92లని, ఈ మొత్తం సొమ్ము రాయితీపై పూర్తిగా ఉచితంగా అర్హమైన కుటుంబాలు అన్నింటికీ అందజేయడం జరుగుతుందని మంత్రి మనోహర్ వివరించారు. ఈ రాయితీ సొమ్మును డిబిటి ద్వారా లబ్దిదారుల ఖాతాలో నేరుగా జమ చేస్తామన్నారు. డెలివరీ అయిన 48 గంటల్లోపే డీబీటీ ద్వారా లబ్దిదారుల ఖాతాకు జమయ్యేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఏటా మూడు దఫాలుగా పథకాన్ని అమలు చేస్తామని, ఏప్రిల్ నుండి జూలై, ఆగస్టు నుండి నవంబరు మరియు డిశంబరు నుండి మార్చి.. ఇలా మూడు బ్లాకుల్లో మూడు సిలిండర్లను పంపిణీ చేస్తామన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నప్పటికీ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని, కార్యక్రమాన్ని ఇంటింటికీ చేర్చే విధంగా చర్యలు చేపడుతున్నామని వివరించారు. పథకం అమల్లో సమస్యలుంటే తక్షణం పరిష్కరించేందుకు వీలుగా ముఖ్యమంత్రి సూచనల మేరకు గ్రీవెన్సు రిడ్రెసల్ సిస్టమ్‌ను గ్రామ, వార్డు సచివాలయాల్లో ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రి మనోహర్ వివరించారు. 'ఉచిత సిలిండర్ల పథకం' అమలుపై హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. దీపావళి పండుగ వారం ముందే వచ్చిందా? అనేలా మూడు సిలిండర్ల పంపిణీకి నిర్ణయించడం శుభపరిణామమన్నార.. ఉమ్మడి రాష్ట్రంలో మహిళల వంట గ్యాస్ కష్టాలు తీర్చేందుకు దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్‌లు ఇచ్చారని గుర్తు చేశారు. కట్టెల పొయ్యితో వంటకు ఇబ్బందిపడే ఆడబిడ్డల కోసం నాడు కార్యక్రమం చేపట్టామని, సీఎం చంద్రబాబు ఏ కార్యక్రమం చేపట్టినా మహిళలను దృష్టిలో పెట్టుకునే చేస్తారని గుర్తు చేశారు. మూడు సిలిండర్లు ప్రభుత్వం ఇస్తోంది కనుక.. ఆ ఖర్చును మహిళలు తమ అవసరాలకు వాడుకోవచ్చన్నారు. ఇలాంటి పథకాలు పేదల జీవన ప్రమాణాలు పెంచడంలో భాగమవుతాయన్నారు. కేవలం పథకాలు ఇవ్వడమే కాదు.. ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా నిలబెట్టాలి అనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మహిళా సంక్షేమం, గౌరవం, భద్రత, ఎదుగుదలకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని వివరించారు.

## తల్లి, చెల్లికీ చుక్కలు చూపిస్తున్న సైకో!




నాడు అక్రమాస్తుల కేసుల నుంచి తప్పించుకోవడానికి తండ్రి పేరును ఎఫ్ఐఆర్‌లో నమోదు చేయించిన జగన్‌రెడ్డి.. తన ఐదేళ్ల అరాచక పాలనలో తనకు అడ్డొచ్చిన వారిపై, తనను ప్రశ్నించే వారిపై బురదజల్లడమే కాదు అక్రమ కేసులు మోపి పైశాచిక ఆనందం పొందా డు. దీనికి సొంత కుటుంబసభ్యులకూ మినహాయింపు లేదనేందుకు తల్లి, చెల్లిపై వేధింపులే నిదర్శనం. ఆస్తి వివాదాల్లో సైకో ప్రవర్తనతో విభేదించి దూరమైన షర్మిలపై, కుమార్తెకు అండగా ఉందన్న కారణంతో తల్లి విజయమ్మపై కక్షసాధింపు చర్యలకూ దిగాడు. తన రాజకీయ క్రీడలో సొంత బాబాయి వివేకానే బలితీసుకున్న జగన్‌రెడ్డి..అదే కేసులో తనను పదేపదే ప్రశ్నిస్తూ ఇబ్బందిపెడుతోందన్న కారణంగా ఇప్పుడు చెల్లితో పాటు కన్నతల్లిని సైతం వదల్లేదు. సరస్వతీ పవర్స్‌లో వారికి కేటాయించిన షేర్లను వెనక్కు తీసుకునేందు కు కోర్టులో వారిపైనే కేసు వేశాడు. తన రాజకీయ కుట్రలను వ్యతిరేకిస్తే కుటుంబసభ్యుల కు సైతం వదిలేది లేదని నిరూపించుకున్నాడు. నైతిక విలువలు వదిలేశారు.. దారి తప్పారు ..నేరస్తులకు అండగా ఉన్నారు..దోచుకున్నారు అని సొంత చెల్లే ఆయన గురించి చెబు తుందంటే ఆయన సైకో లక్షణాలు ఏపాటివో అర్థం చేసుకోవచ్చు.

తన రాజకీయ లబ్ధి కోసం సరస్వతీ పవర్స్‌లో విజయమ్మ, షర్మిలకు షేర్లు కేటాయించేం దుకు 2019 ఆగస్టు 31న ఎంవోయూలో అంగీకరించాడు. వాస్తవానికి తండ్రి వైఎస్సార్ సంపాదించిన ఆస్తులను నలుగురు మనవళ్లు సమానంగా పంచుకోవాలని ఆయన ఉన్న ప్పుడే నిర్ద్వందంగా చెప్పారన్నది షర్మిల వాదన. అయితే గత ఎన్నికల్లో తనతో విభేదించి వివేకా హత్య కేసులో ప్రశ్నిస్తూ రాజకీయంగా తనను ఇబ్బంది పెడుతోందన్న కక్షతో జగన్‌రెడ్డి ఆ షేర్లను ఉపసంహ రించుని వెనక్కు తీసుకునేలా కేసులు వేశాడు. చెల్లి షర్మిల, తల్లి విజయమ్మతో పాటు జనార్దన్‌రెడ్డి చాగరి, యశ్వంత్‌రెడ్డి కేతిరెడ్డి, రీజనల్ డైరెక్టర్ సౌత్ ఈస్ట్ రీజియన్, రిజిస్ట్రర్ ఆఫ్ కంపెనీస్, తెలంగాణను ఆయన రెస్పాండెంట్లుగా పేర్కొంటూ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌లో ఫిర్యాదుచేశాడు. ఈఏడాది సెప్టెంబరు 3న ఒక పిటిషన్, 11న మూడు పిటిషన్లు, అక్టోబరు 18న మరో పిటిషన్‌ను జగన్మోహన్‌రెడ్డి, షర్మిలారెడ్డి, క్లాసిక్ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో దాఖలు చేశాడు. ఆయన తరపున వై.సూర్యనారాయణ కంపెనీల చట్టం 59 కింద ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. నవంబరు 8వ తేదీకి తదుపరి విచారణ వాయిదా వేశారు.

కంపెనీ యాక్ట్ క్లాజ్ 59 ప్రకారం సరైన కారణాలు లేకుండా ఒక కంపెనీ రిజిస్టర్‌లో ఒకరి పేరును నమోదు చేయడం లేదా తొలగిస్తే దాన్ని సరిదిద్దాలని కోరుతూ బాధిత పక్షం క్లాట్‌లో అప్పీల్ చేసుకోవచ్చు. అయితే జగన్‌రెడ్డి తన ఇష్ట ప్రకారమే షేర్లను 2019 ఆగస్టు 31న షర్మిల, విజయమ్మలకు రాసి ఇచ్చారు. తనను రాజకీయంగా వ్యతిరేకిస్తున్నారన్న కక్షతో వారిని కోర్టుకు ఈడ్చాడు. ఐదేళ్ల విధ్వంస పాలనలో రాష్ట్ర ప్రజలకు చుక్కలు చూపిన సైకో రాష్ట్ర ప్రజలు సరైన బుద్ధి చెప్పి గద్దె దించినా ఆయన తీరు మారలేదు. తన, మన తేడా లేదు సైకో లక్షణాలకు ఎవరూ మినహాయింపు కాదు. నేడు జగన్‌రెడ్డిని చూసి చెల్లి, తల్లి భయపడుతున్నారంటే నాడు ఆయన విధ్వంస పాలనలో ప్రజలు ఏ విధంగా ఇబ్బంది పడ్డారో అర్థం చేసుకోవచ్చు. సొంత కుటుంబసభ్యులైన తల్లి, చెల్లినే వేధిస్తున్న సైకో నేడు మహిళల రక్షణ అంటూ పరామ ర్శల పేరుతో మొసలి కన్నీరు కార్చడం ఆయన నట విశ్వ రూపానికి నిదర్శనం. అధికారం చేపట్టక ముందు రాజకీయ పీఠమెక్కడానికి తల్లిని, చెల్లిని వాడుకుని అధికారం చేపట్టిన తర్వాత వారిని భయభ్రాంతులకు గురిచేసి పారిపోయేలా చేశాడు. ఇప్పుడు వారు భయపడి పక్క రాష్ట్రానికి వెళ్లి తలదాచుకున్నా వదల..మిమ్మల్ని వద లా అంటూ కేసులు పెట్టి వేధిస్తుండటాన్ని చూసి రాష్ట్ర ప్రజలు ఛీకొడుతున్నారు.

- కొల్లి పూజిత,
పొలిటికల్ అనలిస్ట్

## జగన్ వైరస్‌తో యువత భవిత నాశనం

- ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు కారణం ఆయనే
- ఐదేళ్ల పాలనలో గంజాయి,డ్రగ్స్‌తో భ్రష్టుపట్టించాడు
- మాజీ మంత్రి సుజాత ధ్వజం



మంగళగిరి(చైతన్యరథం): ఆడబిడ్డలపై అత్యాచారాలు, దాడులకు కారణం జగన్‌రెడ్డి పెంచిపోషించిన గంజాయి, డ్రగ్స్ అని మాజీ మంత్రి పీతల సుజాత మండిపడ్డారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆమె మాట్లాడారు. జగన్ పాలనలో ఏపీ అత్యాచారాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని, గంజాయి, డ్రగ్స్, నాసిరకం మద్యం వల్ల మృగాళ్లుగా మారిన మగాళ్లు మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఆ పాపం ఇంకా రాష్ట్రాన్ని వెంటాడు తూ ఆడబిడ్డల పాలిట శాపమైందన్నారు. జగన్‌రెడ్డి హయాంలో వేలాదిగా అత్యాచారాలు, హత్యలు జరిగితే ఒక్కరోజూ ఎందుకు పరామర్శించలేదు? ఆ కుటుం బాలను ఎందుకు ఆదుకోలేదు? అని ప్రశ్నించారు. జగన్ రెడ్డి ఇంటి సమీపంలో ఎస్సీ యువతిపై గ్యాంగ్ రేప్ జరిగితే నిందితుడు వెంకటరెడ్డిని ఐదేళ్ల పాటు అరెస్ట్ చేయకుండా బోద్యం చూసి ఇప్పుడు మహిళల రక్షణ గురించి మాట్లాడే నైతిక అర్హత జగన్‌రెడ్డికి లేదన్నారు. సొంత నియోజ కవర్గంలో దళిత మహిళ నాగమ్మ అత్యాచారానికి గురైతే పట్టించుకోకపోగా ప్రశ్నించిన టీడీపీ దళిత నేతలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టించారని అన్నారు. రాజమండ్రిలో 16 ఏళ్ల బాలికపై ఏడుగురు యువకుల అత్యాచారం, విశాఖలో ఎస్సీ బాలికపై 10 మంది మృగాళ్ల అత్యాచారం, నెల్లూరు జిల్లాలో విదేశీ యువతిపై మృగాళ్ల దాడి వంటి ఘటనలు, మైనారిటీ విద్యార్థిని మిస్బాను వేధించి ఆత్మహత్య చేసుకునేలా చేయడం వంటి ఘటనలు మహిళా భద్రత విషయంలో జగన్ రెడ్డి పాలనలో ఏ మాత్రం చిత్తశుద్ధి ఉందో తెలుస్తుం దన్నారు. తెనాలిలో దాడికి గురైన మహిళ కేసులో నిందితుడు నవీన్ అతని కుటుంబం మొదటినుంచి వైసీపీ పార్టీకి చెందిన వారమని స్వయంగా నవీన్ తల్లి చెబుతుండగా జగన్‌రెడ్డి అండ్ కో నిందితుడు టీడీపీ నాయకుడంటూ అబద్ధపు ప్రచారం చేయడం సిగ్గు చేటన్నారు. కాకినాడలో దుర్గాప్రసాద్, నెల్లూరులో హరిప్రసాద్ హత్యకు గురైతే ఆ దళిత కుటుంబాలను జగన్‌రెడ్డి ఎందుకు పరామర్శించలేదు? అక్కడ నేరస్థులు వైసీపీ వారు కావడమేనా కారణమా? అని ప్రశ్నించారు. లేని దిశ చట్టం పేరుతో హడావిడి చేసిన జగన్ రెడ్డి ఆ చట్టంతో ఎంతమంది నేరస్థులను శిక్షించారో సమాధానం చెప్పాలని కోరారు. తల్లికి, చెల్లికి న్యాయం చేయని జగన్ మహిళలకు ఏం న్యాయం చేస్తాడు? పిన్నమ్మ తాళి తెంచిన నేరస్తులను కాపాడుతున్న సైకో జగన్, దళిత యువకుడు డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హత్య చేసి ఆయన భార్య తాళి తెంచిన నేరస్తుడిని కాపాడుతున్న సైకో జగన్ మహిళలకు ఏం న్యాయం చేస్తాడు అని ప్రశ్నించారు. సొంత చెల్లిపై, తల్లిపై కేసులు వేసి వాళ్లను ఇబ్బందులు పెడుతున్న జగన్‌రెడ్డి రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రంలోని మహిళలపై చెల్లెమ్మ లంటూ కపట ప్రేమ చూపిస్తున్నాడన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మహిళా భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి నిర్దిత సమయంలోనే నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవడానికి ఆదేశాలిస్తున్నారని తెలిపారు.

# త్వరలో చేనేత సహకార సంఘ ఎన్నికలు

- నూతన సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకోండి
- చేనేతల ఆర్థికాభివృద్ధికి చంద్రబాబు కట్టుబడి ఉన్నారు
- పథకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- వర్షాలతో నష్టపోయిన కార్మికుల వివరాలు ఇవ్వాలి
- బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత ఆదేశం



అమరావతి(చైతన్యరథం): త్వరలో చేనేత సహకార సంఘ ఎన్నికలు నిర్వహించనున్నట్లు బీసీ, ఈడబ్ల్యూ ఎస్ సంక్షేమ, చేనేత జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. ఇందులో భాగంగా నూతన సహకార సంఘాలను ఏర్పాటు చేయడంతో పాటు నిద్రాణ స్థితిలో ఉన్న సంఘాలను బలోపేతం చేయాలని ఆదేశించారు. మంగళగిరిలోని హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్స్ కమిషనరేట్‌లో బుధవారం వివిధ జిల్లాలకు చెందిన డీడీలు, ఏడీలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ చేనేత కార్మికుల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా సీఎం చంద్రబాబు ప్రణాళికలు అమలు చేస్తున్నారన్నారు. గత ఎన్నికల సమయంలో చంద్రబాబు, లోకేశ్ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా కృషి చేస్తున్నారని వివరించారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ మినహాయింపునకు చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. చేనేతలకు ప్రస్తుత పరిస్థితులకు తగ్గట్లుగా శిక్షణ అందజేసి తయ్యారైన వస్త్రాలకు మార్కెటిం గ్ సౌకర్యం కూడా కల్పించనున్నామని చెప్పారు. చేనేతకు నగదు రహిత వైద్యమందించేలా బీమా సదుపాయం అమలు చేయనున్నట్లు తెలిపారు. మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. నూలుపై 15 శాతం సబ్సిడీ కూడా అందజేయనున్నామని, ఇవేకాకుండా 2014-19 మధ్య అమలు చేసిన అన్ని పథకాలనూ చేనేతలకు అమలు చేస్తామని వెల్లడించారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు ముద్రా రుణాలపై చేనేత కార్మికులకు వ్యక్తిగత, సామూహిక రుణాలు ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతమున్న టెక్స్‌టైల్స్ పార్కులను అభివృద్ధి చేయడంతో పాటు చీరాలలో నూతన టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. రాష్ట్రంలో చేనేత రంగ అభి వృద్ధికి చంద్రబాబు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో పాటు పథకాలపై చేనేతలకు అవ గాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా రాష్ట్రంలో నూతన సహకార సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, నిద్రాణస్థితిలో ఉన్న సంఘా లను బలోపేతం చేయాలని ఆదేశించారు. త్వరలో చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించనున్నామని వెల్లడించారు. ఇందుకోసం చేనేత, జౌళిశాఖాధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఏయే జిల్లాల్లో ఎన్నెన్ని నూతన సంఘాలు ఏర్పాటు చేయబోతున్నారో మంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో చేనేత కార్మికులు ఎంతమేర నష్టపోయారో నివేదికలివ్వాలని ఆయా జిల్లాల ఏడీలు, డీడీల ను ఆదేశించారు. అనంతరం మంత్రి సవితను చేనేత, జౌళిశాఖాధికారులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, అడిషనల్ డైరెక్టర్ శ్రీకాంత్ ప్రభాకర్, జేడీ కన్నబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి అండ్ కో భూభక్ష పథకం!

## రీ సర్వే పేరుతో 1.75 లక్షల ఎకరాలు హాంఫట్

భూతగాదాలు కట్టడి చేస్తామన్నారు..కొత్త కొలతలన్నారు..'కార్స్' వంటి ఆధునిక పరిజ్ఞా నంతో కచ్చితత్వం పక్కా అని చెప్పారు..ఫలితం రికార్డులు తారుమారుతో భూముల కబ్జా. వైసీపీ హయాంలో భూముల రీ సర్వే పేరుతో భూహక్కు పథకాన్ని భూభక్ష పథకంగా మార్చే శాడు జగన్‌రెడ్డి. ప్రభుత్వ భూములను గుర్తించి వాటిని అమ్ముకోవడం లేదా పేదల భూము లను తనఖా పెట్టాలనే కుట్రలో భాగంగా జగన్‌రెడ్డి భూహక్కు పథకాన్ని తెచ్చాడు. భూ రికార్డులు తారుమారు కాబోవంటూ ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు చాలానే చేశాడు. మాజీ సైనికుల భూములకు సంబంధించిన వివాదం ఎదుర్కొంటున్న రెవెన్యూ మంత్రికి భూముల రీ సర్వే బాధ్యతలు అప్ప గించి దొంగ చేతికే తాళాలు ఇచ్చాడు. భూముల రీసర్వే పేరుతో జగన్‌రెడ్డి అండ్ కో ముఠా రాష్ట్రవ్యాప్తంగా 1.75లక్షల ఎకరాలను ఆక్రమించారు. జగన్ కనుసన్న ల్లోనే భూముల సరిహద్దులు, రికార్డులను మార్చేసి 35 వేల కోట్ల విలువైన భూములను కబ్జా చేశారు.

### తప్పుల తడకగా రీ సర్వే

రైతు భూహక్కు-భూరక్ష పథకం గురించి వైసీపీ ప్రభుత్వం చెప్పిన డబ్బా మాటలకు, చేతలకు ఎక్కడా పొంతన లేదు. సమగ్ర సర్వే పేరిట భూ సరిహద్దులను తప్పుల తడకగా మార్చి ప్రజలను ఇబ్బందులు పెట్టా డు. సర్వే ద్వారా రైతుల మధ్య వివాదాలను కూడా పరిష్కరిస్తామని చెప్పి లేని సమస్యలను సృష్టించారు. పిల్లి..పిల్లి కొట్లాటలో కోతి బాగుపడిన చందాన భూముల మధ్య వివాదాలలో జగన్‌రెడ్డి బాగుపడ్డాడు. మధ్యవర్తిత్వం (ఆర్బిట్రేషన్) ద్వారా రాజీ ప్రయత్నాలు చేస్తామని పెద్దమనిషి రంగు పులుముకొచ్చి వివాదాల పరిష్కారానికి ఆర్బిట్రేషన్‌కు వెళ్లాలని చేతులెత్తిసి రైతు లను మోసగించిన ఘనుడు జగన్‌రెడ్డి. భూసర్వే వల్ల నష్టపోయిన వారి ఆక్రోశాన్ని ఏరోజునా పట్టించుకో






లేదు. అడ్డగోలు భూ సర్వేకు ఆర్బి ట్రేషనే దిక్కయితే అన్ని వేల కోట్లతో సర్వే ఎందుకు చేయించాడు? అంటే సమాధానం లేదు. కేవలం భూసర్వే పేరిట తను, తన ముఠా దోచుకోవడానికి కాకపోతే ఈ భూ రక్ష పథకం ఎందుకని అనతికాలంలోనే ప్రజలు వాస్తవాన్ని గ్రహించారు.

### సర్వే రాళ్లు, పాసుపుస్తకాలపై జగన్ బొమ్మ

ఆధునిక సాంకేతికత సర్వేతో వివాదాలు పరిష్కరి స్తారని చెప్పిన జగన్‌రెడ్డి ఏం చేశాడో సమాధానం చెప్పాలి? సర్వే రాళ్లపై జగన్ బొమ్మ ముద్రించుకుని ఆనందపడడానికి రూ.1,200 కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాడు.వీటికి తోడు సర్వే రాళ్లు, ఇతర ఖర్చులు, సర్వే ఆఫ్ ఇండియాకు సమర్పించే ఖర్చు అదనం. ప్రజాధనంతో రైతుల పట్టాదారు పాస్‌బుక్‌లు, సర్వే రాళ్లపై జగన్ బొమ్మ వేయించుకుని మానసిక ఆనందం పొందాడు. ఈ పథకం కింద భూ రికార్డులు ఇష్టమొచ్చినట్లు మార్చేసి ఎవరి భూములు ఎవరి ఖాతా లోకి వెళ్లాయో తెలియని అయోమయస్థితికి ప్రజలను తీసుకుని వెళ్లాడు. తూతూమంత్రపు సర్వేతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అన్యాయాన్ని ప్రశ్నించిన వారి భూములను నిషేధిత జాబితాలో(22-ఏ) చేర్చి కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డాడు. ప్రభుత్వానికి చెందాల్సి న భూములను 22-ఎ జాబితా నుంచి తొలగిస్తూ వేలాది కోట్ల విలువైన భూముల లూటీకి పాల్పడ్డారు. విశాఖలో రూ.35 వేల కోట్ల విలువైన భూములను ఏ1 జగన్‌రెడ్డి, ఏ-2 విజయసాయిరెడ్డి, వైసీపీ నేతలు కాజే శారన్నది జగమెరిగిన సత్యం. భూహక్కు- భూరక్ష పథ కం పేరుతో దేవాదాయ భూములు, ప్రైవేటు వ్యక్తుల భూములను కాజేశారు. వేరు వేరు ప్రాంతాల్లో ఉన్న వారికి సమాచారం ఇవ్వకుండానే అందుబాటులోని వివరాలు, సరిహద్దుల ఆధారంగా సిబ్బందితో రికార్డుల ను మార్చేసి అవకతవకలు చేసి రైతులను మోసం చేసిన దగాకోరు జగన్‌రెడ్డి. అన్యాయం జరిగింది అని రైతుల తెచ్చిన 19వేల అప్పీళ్లను పరిశీలనలోకి తీసుకోలేదు.

### కూటమి ప్రభుత్వం ప్రక్షాళన

వైసీపీ ప్రభుత్వం చేసిన భూముల రీ సర్వేలో రైతు లకు, భూ హక్కుదారులకు జరిగిన అన్యాయాలు, అక్ర మాలు అన్నీఇన్నీ కావు. గ్రామాల్లో జరుగుతున్న రీ సర్వే లపై ఇప్పటి వరకు 41వేల ఫిర్యాదులు అందాయి. బాధితులు మా భూములపై మేము హక్కును కోల్పో యామంటూ బోరున విలపిస్తున్నారు. అంటే వైసీపీ పాలనలో రీ సర్వే ఎంత ఘోరంగా జరిగిందో స్పష్టమ వుతుంది. రీ సర్వేలో అన్యాయంగా భూముల విస్తీర్ణాలు తగ్గించారని, రికార్డులు చూడలేదని, భూ హక్కు పత్రా ల్లో తప్పులు ఉన్నాయని, తమ భూములను మరొక రి పేరుతో ఆన్‌లైన్ చేశారని వేలాదిగా బాధితులు గ్రామ సభల్లో ఫిర్యాదు చేశారు. చనిపోయిన వారి పేర్లను అలాగే ముద్రించారని, కొలతలు వేయలేదని, ఇదంతా తమ సమక్షంలో జరగలేదని, రీ సర్వే విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని వాపోతున్నారు. గత ప్రభుత్వంలో రీ సర్వే జరిగిన గ్రామాల్లో 21 లక్షల భూ హక్కుల పత్రాలను పంపిణీ చేశారు.వీటిలో 25 నుంచి 30శాతం వరకు తప్పులు ఉన్నాయని ఫిర్యాదులు అందినట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు. 16 వేల గ్రామాల్లో 6 వేల గ్రామాల్లో రీ సర్వే పూర్తయింది. గ్రామసభల ద్వారా ఆ గ్రామాల్లో జగన్‌రెడ్డి అక్రమాలు మరిన్ని వెలుగులోకి తెచ్చి ప్రజలకు న్యాయం చేసేం దుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

- తోట నిర్మలాజ్యోతి,
అనలిస్ట్

# జగన్ టార్గెట్.. చుక్కల భూములే!

- వైసీపీ నేతలకు కట్టబెట్టేందుకు సాగిన సెటిల్‌మెంట్లు
- కలెక్టర్లు.. వ్యూహాత్మకంగా సహకరించడం దారుణం
- తక్కువ ధరకే బేరసారాలు.. వినకుంటే నాడు బెదిరింపులు
- భూములు ఇప్పించాలంటూ గగ్గోలుపెట్టిన బాధితులు
- పలు సమస్యల పరిష్కారానికి ప్రజావేదికలో అర్జీలు



అమరావతి (చైతన్యరథం): జగన్ జమానాలో రాష్ట్రంలోని చుక్కల భూములను గత పాలకుడు జగన్ టార్గెట్ చేసుకున్నారని 'ప్రజావేదిక'లో బాధితులు మొర పెట్టుకున్నారు. దాదాపు 2లక్షల ఎకరాలకు పైగావున్న భూములను కొట్టేయడానికి జగన్, అతని పరివారం స్కెచ్ వేసుకుందని అర్జీలలో ఆరోపించారు. ఆ నేపథ్యం లోనే - భూములపై సర్వాధికారాలు కలెక్టర్లకు అప్పగించి.. పేదల అనుభవంలోవున్న చుక్కల భూములపై జిల్లా కలెక్టర్లతోనే సెటిల్‌మెంట్లు చేయించారన్నారు. భూములు వైసీపీ నేతలకు అమ్మాలని ఒత్తిడి చేశారని.. తక్కువ ధరకే భూములను కొట్టేసే ప్రణాళికలు అమలు చేశారన్నారు. పేదల అనుభవంలోని భూములకు సంబంధించి అన్ని ఆధారాలువున్నా.. పేదలకు చెందాల్సిన భూములు వారికి దక్కుండా ఆఫీసుల చుట్టూ తిప్పారని.. బాపట్లజిల్లా చిన్నగంజాం మండలం పెద్దగంజాం గ్రామానికి చెందిన పలువురు బాధితులు వాపోయారు. బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో వాన్‌పిక్ భూముల విషయమై నేతలు ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, ఎమ్మెల్సీ అనురాధ, రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తిలకు అర్జీ ఇచ్చి తమ గోడు చెప్పుకున్నారు. ఆరేళ్లనుంచీ తిరుగుతున్నా అధికారులు పట్టించుకోకుండా ఇబ్బంది పెడుతున్నారని.. వాస్తవం పరిశీలించి న్యాయం చేయాలని వేడుకున్నారు.

టీడీపీకి ఓట్లువేశామన్న కోపంతో వేణుగోపాల్ అనే వ్యక్తి అర్థరాత్రి తమ ఇంటిపై దాడి చేసి తన భార్యతల పగలకొట్టాడని.. తీవ్రమైన గాయాలతో మార్టూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే అధికారులు వారిపై ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని బాపట్ల జిల్లా మార్టూరు మండలం రాజుపాలానికి చెందిన బాధితులు నేడు గ్రీవెన్స్‌లో వాపోరారు.

అల్లూరి జిల్లా దేవీపట్నం మండలం గానుగలగొంది గ్రామానికిచెందిన పలువురు గిరిజనులు విజ్ఞప్తి చేస్తూ.. ఆదివాసీలకు చెందాల్సిన పోలవరం ముంపు పరిహారాన్ని వైసీపీ నేతలు తప్పుడు పత్రాలు, నకిలీ రికార్డులతో దండుకున్నారని.. దీనిపై విచారించి చర్యలు తీసుకుని గిరిజనులకు న్యాయం చేయాలని అర్జీ సమర్పించారు.

గన్నవరం విమానాశ్రయ విస్తరణలో భాగంగా గన్నవరం మండలం అజ్జంపురంలో 54.74ఎకరాలు రైతుల నుండి తీసుకునివారికి అమరావతిలో ప్లాట్లు కేటాయిస్తామని చెప్పి కేటాయించకపోవడంతో వారు నేడు న్యాయం కోసం గ్రీవెన్స్‌లో నేతలను అభ్యర్థించారు.

అధికారులతప్పులో నిరుద్యోగులునష్టపోతున్నారని.. ప్రకాశంజిల్లాలో 167వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగావున్నా. 72 పోస్టుల భర్తీకే అధికారులు వివరాలు ఇవ్వడంతో నిరుద్యోగులకు నష్టం జరుగుతుందని.. అన్ని పోస్టులను భర్తీచేసి ఉద్యోగాలు కల్పించాలని నిరుద్యోగ వ్యాయామ విద్యా పోరాట సమితి సభ్యులు కోరారు.

తాము కొనుగోలు చేసి ఎమ్మిగనూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్టర్ చేయించుకున్న భూమి ఆన్‌లైన్‌లో ప్రభుత్వ భూమిగా పడిందని.. తప్పును సరిచేయాలని ఏడాదిగా తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని.. విచారించి ప్రభుత్వ భూమి నుండి తమ భూమిని వ్యవసాయ భూమిగా మార్చాలని కర్నూలు జిల్లా నందవరం గ్రామానికి చెందిన వి.గోవింద రాజులు విజ్ఞప్తి చేశారు.

ఏపీ ప్రభుత్వం 28.11.22న కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ కొరకు ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారా ప్రిలిమనరీ పరీక్ష 22.01.2023న నిర్వహించగా ప్రశ్నాపత్రంలో తప్పులు ఉండటంతో తమకు మార్కులు తగ్గాయని.. తగ్గిన మార్కులుయాడ్ చేయకుండా దాన్నే ఫైనల్ చేయడంతో తాము నష్టపోతున్నామని.. మార్కులు యాడ్‌చేసి క్వాలిఫై అయినవారిని కూడా ఫిజికల్ టెస్ట్,ఫైనల్ రాత పరీక్షకు పిలిచి ఉద్యోగాలు కల్పించాలని పలువురు అభ్యర్థులు వేడుకున్నారు.

గుంటూరుజిల్లా ఫిరంగిపురానికి చెందిన ఓ మహిళ అర్జీని సమర్పిస్తూ.. తన భర్త మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకోగా పోలీస్టేషన్‌కు ఫిర్యాదుచేసేందుకు వెళితే.. అక్కడ సీఐ ముందే స్టేషన్ రైటర్ అన్యాయంగా తనను కొట్టాడని.. అతన్ని సస్పెండ్ చేయాలని బాధిత మహిళ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు.





# టిడ్కో ఛైర్మన్‌గా వేములపాటి బాధ్యతలు



అమరావతి(చైతన్యరథం): ఏపీ పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ(ఏపీ టిడ్కో) ఛైర్మన్‌గా వేములపాటి అజయ్ కుమార్ బుధవారం ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లోని టిడ్కో కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ, నగర ప్రాంతాల్లోని గూడులేని పేదలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వడానికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ప్రాధాన్య మున్న పదవిని ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. కుటుంబసభ్యులే తన బలం.. వేములపల్లి అనంత రామయ్య ప్రముఖ కమ్యూనిస్టు లీడర్‌గా, కార్పొరేటర్‌గా,సంఘ సంస్కర్తగా మా ప్రాంతంలో పని చేశారు. ఆయన ఆశీస్సులే నన్ను ఇంత వాడిని చేశాయని తెలిపారు.అనంతరం ఆయనను పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ అభినందించారు. కూటమి ప్రభుత్వంలో పదవులు పొందిన వారు స్ఫూర్తి వంతంగా నిర్వహించాలని సూచించారు. గత ప్రభుత్వం ఇళ్లు ఇవ్వకుండా పేదలను ఎంతో ఇబ్బంది పెట్టిందన్నారు. బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి వచ్చిన వారిలో ఎంపీ వేమిరెడి ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యే లోకం నాగమాధవి, ఎమ్మెల్సీ పి.హరిప్రసాద్, నాయకులు, అభిమానులు ఉన్నారు.

# వాయువ్య దిశగా 'దానా'

## ఉత్తరాంధ్రకు భారీ వర్ష సూచన

అమరావతి (చైతన్య రథం): తూర్పు మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన 'దానా' తుపాను గడిచిన 8 గంటల్లో.. గంటకు 12 కి.మీ వేగంతో వాయువ్యదిశగా కదులుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. బుధవారం సాయంత్రానికి పారాదీప్ (ఒడిశా)కి 460 కి.మీ. ధమ్రా (ఒడిశా)కు 490 కి.మీ, సాగర్ ద్వీపానికి (పశ్చిమ బెంగాల్) 540కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉందన్నారు. ఇది వాయువ్య దిశగా కదులుతూ గురువారం తెల్లవారుజామునకు వాయువ్య బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా రూపాంతరం చెందుతుందని పేర్కొన్నారు. అక్టోబర్ 24 అర్ధరాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాము లోపు పూరీ- సాగర్ ద్వీపం మధ్య బితార్కానికా -ధమ్రా (ఒడిశా) సమీపంలో తీవ్ర తుపానుగా తీరం దాటే అవకాశం ఉందన్నారు. సముద్రం అలజడిగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తీవ్ర తుపాను ప్రభావంతో ఉత్తరాంధ్రలో వాతావరణం మేఘావృతమై ఉండి చెదురుమదురు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల్లోని తీర ప్రాంతం వెంట గురువారం రాత్రి వరకు గంటకు 80నుంచి 100 కి.మీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు.

**రైల్వేశాఖ అప్రమత్తం..**

దానా తుపాను నేపథ్యంలో తూర్పు కోస్తా రైల్వే అప్రమత్తమైంది. ఇప్పటికే పలు రైళ్లను రద్దు చేసింది. మరి కొన్నింటిని దారి మళ్లించింది. ప్రయాణికులకు రైళ్ల సమాచారం తెలిపేందుకు వివిధ స్టేషన్లలో హెల్ప్ లైన్ కేంద్రాలు ఏర్పాటు చేసింది. రద్దు, దారి మళ్లించిన వాటిలో సుమారు 200 సర్వీసులున్నాయి. 23, 24,25 తేదీల్లో వీటిని రద్దు చేశారు. వివ రాలను ప్రయాణికులకు తెలియజేసేందుకు విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకు ళం,రాయగడ రైల్వేస్టేషన్లలో హెల్ప్‌లైన్లను ఏర్పాటు చేశారు. విశాఖపట్నంలో 08912746330, 08912744619, 8712641255, 7780787054 నంబర్లకు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని రైల్వే అధికారులు తెలిపారు.



